**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 28 జూలై, 2022.**

దేశ ప్రజలందరి సమస్యలైన అధిక ధరలు, జిఎస్‌టి మరియు రాష్ట్రానికి వరద సహాయం, పోలవరంకు నిధులు, వంటి రాష్ట్ర సమస్యలపైనా, ప్రత్యేక హెూదా, విభజన హామీలు, విశాఖ ఉక్కు వంటి హక్కులపై పార్లమెంట్‌లో వైసిపి, టిడిపి సభ్యులు తమ గళం విప్పాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి జిఎస్‌టి, నిత్యావసర సరుకుల ధరలపై ప్రతిపక్షాల పార్లమెంటు సభ్యులు ఆందోళన చేస్తుంటే సమాధానం చెప్పలేక బిజెపి ప్రభుత్వం 24 మంది పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేసింది. ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన సమస్యలపైన గానీ, వారి సస్పెన్షన్లపై గానీ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న వైసిపి, టిడిపి ఎంపిలు మాట్లాడకపోవడం గర్హనీయం.

మరోవైపు రాష్ట్రంలో గోదావరి వరదల వలన కోట్ల రూపాయిల నష్టం జరిగింది. ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. పోలవరం నిర్వాసితులు, గిరిజనులు వరద ముంపుతో కొండల మీద కాలం వెళ్ళదీస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో తెలియదు. నిర్వాసితులకు పరిహారం ఎన్నటికి ఇస్తారో, పూర్తిగా ఎప్పుడు అందుతుందో తెలియదు. దీనిపై కేంద్రంలో బిజెపి స్పందించడంలేదు. ముఖ్యమంత్రి కేంద్రాన్ని అడుగుతున్నాం అని ఇక్కడ చెబుతున్నారు తప్ప పార్లమెంటులో తమ పార్టీ సభ్యులు నోరు మెదపడం లేదు. ప్రతిపక్ష టిడిపి కూడా నిధుల కోసం, వరద సహాయం కోసం కేంద్రంలో బిజెపిని డిమాండ్ చేయడం లేదు.

కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కేంద్రం నుండి రావాల్సిన పోలవరం నిధులు, వరద సహాయం, జిఎస్‌టిలో వాటా, ప్రత్యేక హెూదా, విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అన్ని పార్టీలను కలుపుకొని పోరాడాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి